

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

సోమవారం | 8 | ఏప్రిల్ | 2024

పేజీలు: 6

### పేదల గొంతు జహంగీర్‌ను

# పార్లమెంటుకు పంపండి

### సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు



2

### ఎన్నికల నేపథ్యంలో వాహనాల

# విస్తృత తనిఖీలు

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి

సరైన ఆధారాలు లేకుండా డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

దేవరకొండ సీఐ నర్సింహులు



దేవరకొండ, ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ) పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ప్రజలు డబ్బులు తరలించే విషయంలో జాగ్రత్తగా ఉండాలని దేవరకొండ సీఐ ప్రజలకు సూచించారు. దేవరకొండ పలు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేయుచుండగా కొంత మంది ఎన్నికల

..మిగతా 2లో



# వంద మాటల కన్నా... ఒక పాట సమాజంలో మార్పు తీసుకువస్తుంది

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి): సాంస్కృతిక పునరుజ్జీవనం నుండి మొదలుకొని నేటి సమాజం వరకు అనేక మార్పులకు కళారంగమే దోహద పడిందని, వంద మాటల కన్నా ఒక పాట ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని ఐఎంఏ భవనంలో నిర్వహించిన సినీ స్వరాభిషేకంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పాటలు ఒక సామాజిక మార్పునకే కాక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పాట పాడడం అనేది ఒక గొప్ప వరంలా కళాకారులు భావించాలన్నారు. కొన్ని వేల రకాల భావాలను ఒక పాటలో పలికించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ జయలక్ష్మి జలంధర్రెడ్డి, మర్రి ఎలియాస్, వెంకన్న గౌడ్, కార్యక్రమ నిర్వహకులు శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, సత్యనారాయణచారి, ఏలే సత్యనారాయణ, సరస్వతి, మౌనిక, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, కొండల్ రెడ్డి, దాసరి రమణ, వాకర్ అసోసియేషన్ లక్ష్మయ్య, వంగాల సైదాచారి, ట్రాక్ నిర్వాహకులు సత్యపైళ్ల పాల్గొన్నారు.

# మాదిగలకు తొలి మలి శత్రువులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే..

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

అన్ని రకాలుగా మాదిగలను మోసం చేసినవి ఆ రెండు పార్టీలే

ఎస్సీ వర్గీకరణ అయిన,మాదిగల సంక్షేమమైన బిజెపితోటే సాధ్యం



2



2

# ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



# ఎన్నికల నేపథ్యంలో వాహనాల విస్తృత తనిఖీలు

మొదటి పేజీ తరువాయి...

నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసుకొని వెళ్లుతుండగా సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో పలువురు నిందితులైన రాగి హనుమంతు గ్రామం ఇప్పలపల్లి నాగర్ కర్నూల్ జిల్లా వద్ద 120500, కురుమయ్య,గ్రామం పానగల్ వనపర్తి జిల్లా వద్ద 1,12,000 బెజ్జికంటి శంకరయ్య,గ్రామం నల్గొండ వద్ద 1,02000, మూడవత్ బాలు పోలేపల్లి చందంపేట మండలం వద్ద 50,000, దామెర శ్రీనయ్య గ్రామం మురుదండ గ్రామం చందంపేట మండలం వద్ద 50,000,కోట్ల స్వామి, గ్రామం ఇనోల్ గ్రామం అచంపేట్ మండలం వద్ద 50,000, స్వాధీన పరుచుకున్నారు .ఈ మొత్తం నగదును సీజ్ చేసి ట్రెజరీ ఆఫీస్ కి అప్పగించినట్లు సిఐ నరసింహులు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సందర్భంగా విరుద్ధంగా అనుమతులకు మించి డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయంలో ప్రజలు మాకు సహకరించాలని వారు కోరారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరుమలగిరి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్ స్కూల్ 1994-1995 ఎస్ ఎస్ సి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు వారి స్కూలు లైఫ్ ను పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఈరోజు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటుచేసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహమాన్ పద్మారెడ్డి కృష్ణమూర్తి కొండల్ రెడ్డి అంజయ్య రామాచారి దేవదాస్ విద్యార్థులు కొమురెల్లి మల్లయ్య యాకయ్య రమేష్ వీరన్న రమేష్ చారి జనార్ధన్ వెంకటేశ్వర్లు పాండే స్వర్ణలత పుష్పా అరుణ గాయత్రి తదితరులు పాల్గొన్నారు

# పేదల గొంతు జహంగీర్‌ను పార్లమెంటుకు పంపండి

**సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు.**



రామన్నపేట ఏప్రియల్ 7 ప్రజా జ్యోతి: నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాడే సిపియం అభ్యర్థి యం.డి జహంగీర్ ను భువనగిరి యంపి గా గెలిపించి పేదల గొంతును పార్లమెంటుకు పంపాలని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.స్థానిక సిపియం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూహెజాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే సిపిఎం నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని అన్నారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి కార్పొరేట్ శక్తులు గత పది సంవత్సరాల కాలం నుండి ప్రజావేదిక బిల్లులను తీసుకువచ్చి పార్లమెంట్లో ఆమోదింప చేసుకుంటున్నారు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజల పైన ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఎర్రజెండాలు ప్రాతినిధ్యం పార్లమెంటులో ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వేసి ,సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు పైన ఆశయ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి ,కల్లూరి మల్లేశం, జగదీష్ ,అన్నగంటి వెంకటేశం, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ,ఎంపీపీ నాగటి ఉపేందర్ ,వనం ఉపేందర్, సింగిల్ విండో చైర్మన్ అంబటి ఉపేందర్ రెడ్డి , మీరు కాజ్ అలీ, బోయిన ఆనంద్ ,గాదె నరేందర్ ,బల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



భువనగిరి,ఏప్రిల్ 7ప్రజాజ్యోతి: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్లో బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ లో గంగ జమున తహేజీబ్ కొనసాగుతుందని తెలంగాణ హిందూ ముస్లిం భాయ్



భాయ్ లాగా ఉంటారని ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవయితీగా వస్తుందని అన్నారు.అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు ఓటు బ్యాంకు గా పరిగననిస్తుందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో మైనారిటీ లను అన్ని విధాలుగా ఆదుకోవడం జరిగిందని అన్నారు.ముస్లిం మైనారిటీ లకు రంజాన్ తోఫా మరియు ఇతర సౌకర్యాలు కల్పించలేని అసమర్థత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం ముస్లిం మైనారిటీ లకు అన్ని విధాలుగా ఆదుకున్నారని అన్నారు. అలాగే ప్రతి ముస్లిం కుటుంబం సుఖ సంతోషాలతో ఈదుల్ ఫిత్ర్ రంజాన్ పండుగ ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కోఆప్షన్ సభ్యులు అఫ్జల్ నిక్కత్ ఇక్బాల్ చౌదరీ.ఎండీ ముజీబ్ ఇస్మాయిల్,ఎండీ ముజీబ్,ఎండీ రహీం ఎండీ అంజద్ గఫ్ఫార్.పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు తొలి మలి శత్రువులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే..

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**
**అన్ని రకాలుగా మాదిగలను మోసం చేసినవి ఆ రెండు పార్టీలే**
**ఎస్సీ వర్గీకరణ అయిన,మాదిగల సంక్షేమమైన బిజెపి తోటే సాధ్యం**



మిర్యాలగూడ, ఏప్రిల్ 07, ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో 70 లక్షల మంది ఉన్న మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఈసారి ఒక్క లోక్‌సభ స్థానం కూడా కేటాయించకుండా మాదిగల వ్యతిరేక పార్టీగా మారిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని టి ఎన్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు సైతం కాంగ్రెస్ అన్యాయం చేసిందని, కేవలం రెండు సీట్లకే పరిమితం చేసిందని విమర్శించారు.ఐదు శాతం జనాభా కూడా లేని సీఎం రేవంత్‌రెడ్డి సామాజికవర్గానికి మాత్రం 50 శాతం టికెట్లు కేటాయించుకున్నారని ఆరోపించారు.మాదిగలు,బీసీలకు సీట్ల విషయంలో అన్యాయానికి కాంగ్రెస్ పార్టీని ప్రధమ శత్రువుగా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ భావిస్తుందని అన్నారు.మాదిగ పల్లెల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.మాదిగల విషయంలో మొదటి దోషి కాంగ్రెస్, రెండో దోషి బీఆర్ఎస్ అంటూ ఆయన విమర్శలు గుప్పించారు.మాదిగలెవ్వరూ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ అయినా, మాదిగల రాజకీయ భవిష్యత్ అయినా కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యమన్నారు.రాష్ట్రంలో రెండు స్థానాల్లో మాదిగలకు టికెట్ కేటాయించింది బీజేపీనే అని ఆయన అన్నారు. మొన్నటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పీటీసీ నుండి సీఎంగా అయేవరకు మాదిగలు సపోర్ట్ చేశారు అని చెప్పారని, కానీ ఇప్పుడు మాదిగలను ఎదగనివ్వడం లేదని విమర్శించారు.మాదిగలకు రేవంత్ సర్కార్‌లో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో ఉన్న మాలలకు తొలగి సీఎం రేవంత్ మాదిగల అన్యాయం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రధాని మోడీతోటే సాధ్యమన్నారు. మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేసేందుకు మాదిగలు బీసీలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ మచ్చ ఏడుకొండలు, జానకి రామయ్య, కందుకూరి సోమన్న, రాజన్న, శ్రీను, నాగార్జున, నాగరాజు, శ్రీనివాస్, రాజు, ఆంజనేయులు, రాము, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే...

## మండల అధ్యక్షులు దున్న సతీష్...



నడిగూడెం, ఏప్రిల్ 7 ,ప్రజా జ్యోతి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండలంలోని రామాపురం గ్రామంలో నడిగూడెం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు దున్న సతీష్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడం అనేది ప్రతి ఒక్కరి యొక్క హక్కు అని అన్నారు, ఆరోగ్యంగా జీవించడానికి సురక్షితమైన మంచినీరు, స్వచ్ఛమైన గాలి, సముతుల ఆహారం, రక్షణతో కూడుకున్న ఆరోగ్యకరమైన వాతావరణం, వివక్షత లేని స్వేచ్ఛ, ఆరోగ్యకరమైన పని వాతావరణం, అందరికీ ఆరోగ్య విద్య పై అవగాహన అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో తల్లి బిడ్డ కొరకు ఎటువంటి పోషకాహార లోపం లేకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ అభియాన్ కింద అందిస్తున్న ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛ భారత్ ను నిర్మిద్దామని, అంతేకాకుండా ప్రతి ఒక్కరు కూడా ఎక్కువ కాలం జీవించడం-వీలైనంత ఎక్కువ సేవ చేయడం అనే మోటోను తీసుకొని ఆరోగ్యభారతను నిర్మిద్దామని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్, బండారు శోభారాణి, బండారు వీరబాబు, నడిగూడెం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మొగలగాని వీరన్న గౌడ్, నడిగూడెం మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పల్లా ఉదయ్ కిరణ్, రామాపురం గ్రామ బిజెపి కోఆర్డినేటర్ చింతలపాటి సైదులు, ప్రసాద్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి రూ. లక్షల విరాళం

నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి: నడిగూడెం లోని శ్రీ కోదండరామస్వామి దేవాలయ నిర్వహణకు బాలాజీ నగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర రామమూర్తి విజయలక్ష్మి దంపతులు ఆదివారం ఒక లక్ష వెయ్యి నూట పదహారు లు మీరు ఎలాగైనా చేశారు వీరి తండ్రి గారు కీసర బుచ్చయ్య తిరుపతమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది దేవాలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు విరాళాన్ని ఉపయోగించాలని కోరారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బి. వెంకటరత్నం, చెన్నూరి బాబు కొండా వెంకన్న , జి.అప్పారావు, వి దయాకర్ , బి.మహేష్ లు దాతలను అభినందించారు.

## వాహన తనిఖీలలో 1.60లక్షల నగదు స్వాదీనం



మిర్యాలగూడ, ఏప్రిల్ 07, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ లో వాహన తనిఖీలలో 1. 60 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ పి నాగార్జున తెలిపారు. ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకొని సరైన పత్రాలు చూపించమని కోరగా, ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్సైలు కృష్ణయ్య, రాంబాబు, తదితర సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలలో 2.15 లక్షల నగదు పట్టివేత

కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కొండ మల్లేపల్లి పట్టణంలోని హైదరాబాదు రోడ్డు లో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఓ వ్యక్తి దగ్గర నుంచి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 2.15 లక్షల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.







## కొండమల్లేపల్లిలో యాంకర్ రవి సందడి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఆడవాళ్లు మీకు జోహార్లు అని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో 300 మంది మహిళలు పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు.

ఆడవాళ్ళు మీకు జోహార్లు అనేది యాంకర్ రవి హోస్ట్ చేసిన ఒక రకమైన గేమ్ షో. ఈ ఉల్లాసమైన రోజువారీ గేమ్ షోలో, యాంకర్ రవి విభిన్న నేపథ్యాల మహిళలతో పరస్పరం సంభాషిస్తూ, వివిధ ఆటలను నిర్వహించరు.అనంతరం ప్రతిభ చాటిన మహిళలకు టీవీ యాంకర్ రవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఊరె జనార్ధన్, బచ్చు వెంకటేశ్వర్లు గుమ్మడవెల్లి జనార్ధన్, గుమ్మడవెల్లి గీత, బండారు జయశ్రీ, గుమ్మడవెల్లి లావణ్య కామిశెట్టి ,భాగ్యలక్ష్మి , మాధవి తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

### – టూ టౌన్ సీఐ నాగార్జున

మిర్యాలగూడ, ఏప్రిల్ 07, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ లో శనివారం డెలివరీ లిమిటెడ్ కంపెనీ ఆఫీసులోకి అక్రమంగా ప్రవేశించి మేనేజర్ ను కొట్టి, కౌంటర్లో లక్ష రూపాయలు దోచుకెళ్లిన ఆరుగురు నిందితులను ఆదివారం అరెస్టు చేసి వారి నుండి లక్ష రూపాయలు రికవరీ చేసిరిమాండ్ కు తరలించినట్లు టూ టౌన్ సీఐ పి.నాగార్జున తెలిపారు. జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ స్వర్ణలత నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## త్రాగునీటి ఎద్దడిలేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

నడిగూడెం , ఏప్రిల్ 7 , ప్రజా జ్యోతి: మండలంలోని చాకిరాల గ్రామంలో నడిగూడెం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భూగర్భ జలాలు అడుగంటిన దృష్ట్యా త్రాగునీరుకై డిమాండ్ చేస్తూ చెరువులు నింపాలని నడిగూడెం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు దున్నా సతీష్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తీవ్రమైన కరువు వాతావరణ పరిస్థితుల్లో మనుషులు, మరియు జీవరాసులు కనీసం త్రాగడానికి నీరు లేని ఈ పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ సమాన దృష్టితో చూడకుండా నిర్బంధంగా అధికారాన్ని మరియు పోలీసులను అడ్డుపెట్టుకొని ఈ ప్రాంతం నుండి నీరు ను తీసుకెళ్లడం చూస్తుంటే ఆంధ్ర పరిపాలకుల పాలన లాగా నిరంకుశంగా ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కనీసం భూగర్భ జలాలు అడుగంటి చుక్క నీరు తాగడానికి లేనటువంటి పరిస్థితులు పట్టించుకోకుండా ఖమ్మం జిల్లాకు మాత్రమే నీరును తరలించడం అన్యాయం, అక్రమని తెలిపారు. ప్రజలను సమాన దృష్టితో చూడకపోతే కెసిఆర్ కు పట్టిన గతే ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని తెలిపారు. సాగర్ కింద మొదటిగా ఉన్న ఆయకట్టు ప్రాంతాల వారికి కూడా తాగునీరు కోసం చెరువులు నింపి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. తక్షణమే చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. యొక్క కార్యక్రమంలో నడిగూడెం మండల ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్, బండారు శోభారాణి , బండారు వీరబాబు, నడుముల మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మొగలగాని వీరన్న గౌడ్, నడిగూడెం మండల సోషల్ మీడియా కన్వీనర్ పల్లా ఉదయ్ కిరణ్, చింతలపాటి సైదులు, వీరలక్ష్మి,ప్రసాదు, మొగలిగాని వెంకన్న, గడ్డమీది చిన్న కృష్ణ, మిట్టగనపుల చిన్నయేసు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కోదాడ టౌన్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని 33 వ వార్డుకు చెందినహమినీ లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడుహౌ షేక్. ఖాసిం పక్షవాతంతో గత నాలుగు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన సందర్భంగా వారి కుటుంబ పరిస్థితి కడు పేదరికంలో ఉన్నందున రంజాన్ పండుగ ఖర్చుల నిమిత్తం మినీ లారీ వర్కర్స్హౌ అసోసియేషన్ నుండి 8000 రూపాయల ఆర్థిక సహాయంనుహౌసంఘం అధ్యక్షులు, మోటార్ వర్కర్స్ యూనియన్ కార్మిక నాయకుడు షేక్. నయీమ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఖాశీం కుటుంబానికి సాహకారం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రవాణా రంగా కార్మికుల సంక్షేమం కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షేక్. రఫీ, షేక్.మదర్ సా, షేక్. అబ్బు, షేక్.ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు...
# అవసరం ఉన్న ప్రతి చోట అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ,ఏప్రిల్ 07,( ప్రజా జ్యోతి): విద్యుత్ లో వోల్టేజ్ నివారణకు, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ సంగెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్ లో అదనంగా నూతన 5 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మూడు రోజులలో ఏర్పాటు చేయడం జరిగినదని అదేవిధంగా త్రిపురారం సబ్ స్టేషన్ పక్కన నూతన సబ్ స్టేషన్ వారంలో ఏర్పాటు చేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చామని వెంకటేశ్వర్లు తెలిపారు. వీటితోపాటు డివిజన్ పరిధిలో





సబ్ స్టేషన్లలో మండలాల గ్రామాలలో పట్టణాలలో టంగ్ టెస్టర్ తోటి ఎప్పటికప్పుడు కరెంటు లోడ్ చెక్ చేయించి ఎక్కడైతే లో వోల్టేజ్ సమస్య ఉన్నదో అక్కడ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరుగుతున్నది, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకు ఉన్నతాధికారులు డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు, సీజీఎం భిక్షపతి కృషి చేస్తున్నారన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలు వారికి తెలియజేయగా వెంటనే స్పందించి డివిజన్ కు వచ్చి పరిశీలించి. అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సర్కిల్ విద్యుత్ శాఖ ఎస్.ఈ చంద్రమోహన్, హాలియా సబ్ డివిజన్ ఎడిఈ జ్యోతి కుమార్, ఎడిఈలు రవీందర్ రెడ్డి,కోడి రెక్క రవికుమార్.ఎఈలు, దాసయ్య, నిఖిత, ఉదయ్ కుమార్, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, బాలు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఆంజనేయులు, శ్రీనివాస్, కళ్యాణి, సౌజన్య, మణిదీప్, నాగరాజు, అభిబ్, కృష్ణారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ నరసింహాచారి, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మునగాల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): మునగాల మండలం గ్రామానికి చెందిన రిటైర్ ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒరుగంటి రవి ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడం వలన హిందూ ముస్లింల మధ్య సోదర భావం పెరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమామ్ వలి, షేక్ యూసుఫ్ పాషా, షేక్ జానీ, రషీద్, షేక్ రఫీ,వలి, మధు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నాగారం ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని ఈటూరు గ్రామ శివారులోని బిక్కేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి



కొరుటూరి మధును సన్మానిస్తున్న కుమార్.

ఆలేరు, ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి): దేశ సమగ్రత కోసం పాటుపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు మండలం కొల్లంపాక గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాభివృద్ధి గతంలో ఎన్నడు లేని విధంగా జరిగిందని, దేశంలో గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరి మన్ననలు పొందిన ప్రధాని మోడీ మూడోసారి అధికారంలోనికి రావడం ఖాయమని అన్నారు. పదేళ్ల కాలంలో పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుని మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కొరుటూరి మధు కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పల్లెర్ల విద్యాధరణం వారు ఘనంగా శాలువాగప్పి జన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షుడు మూసాపేట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, భూత అధ్యక్షుడు పరిధి కరుణాకర్, గడ్డం సందీప్, నాయకులు ములుగు రాజు, అంకం రాజు, మాధవరెడ్డి, మిట్టపల్లి భాస్కర్, మిట్టపల్లి సతీష్ తదితరులున్నారు.

## జిల్లేపల్లి తిరపయ్య మృతి బాధాకరం



మునగాల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లేపల్లి తిరపయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. తిరపయ్య పార్థీవ దేహం పై సిపిఎం పార్టీ తరపున జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి చెందా చంద్రయ్య మండల కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, తాడువాయి గ్రామ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, కోట లద్దు,మాతంగి పుల్లయ్య, కొలిశెట్టి నాగయ్య, మాతంగి వెంకన్న, జిల్లేపల్లి సైదమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి మాలోతు లక్ష్య పాల్గొని నివాళులర్పించారు.

## కొక్కిరేణి గ్రామంలో వడదెబ్బతో ఇద్దరూ మృతి

మునగాల ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి): మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో వడదెబ్బతో ఇద్దరూ మృతి చెందిన సంఘటన ఇరు కుటుంబాలలో శోక సంద్రాలతో ముంచివేసింది. వివరాల్లోకి వెళితే వీరబోయిన సైదులు (43) మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వడదెబ్బకు గురై తీవ్ర స్వస్థత మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన గడ్డం శ్రీను (45) వృత్తిరీత్యా హమాలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని గడుపు తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తీవ్ర అస్వస్థతకు గురై మధ్యాహ్నం గంట సమ యంలో వడదెబ్బతో హమాలీ పని చేసుకుంటూనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు









## అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించి,చలివేంద్రం ప్రారంభం

మునగాల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):- మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన చిటికెల మల్లమ్మ జ్ఞాపకార్థం కుమారుడు లింగరాజు మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మల్లమ్మ మూడో వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని మరియు ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుమారుడు లింగరాజు తెలిపారు. అనంతరం లింగ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవ కార్యక్రమాల్లో మరుగ్గా పాల్గొని పేద ప్రజలకు సహాయం చేయాలని సూచించారు.

# జాతీయ పతాకాలను చూసి దేశాల పేర్లు,వాటి రాజధానుల పేర్లు చెప్పిన సూర్యాపేట చిచ్చరపిడుగు

## క్యూబ్ విలువలను టకాటక చెప్పేసిన బాల మేధావి,ఎం ఎస్ ఆర్ కిడ్స్ విద్యార్థి యువరాజ్.




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అంటారు,కొందరు చిన్నారులు అంతే.చిన్ననాటి నుంచే తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తుంటారు.ఇతరులను ఆకట్టుకుంటారు.అపారమైన జ్ఞాపకశక్తిని కలిగి ఉంటారు.తమ మేధాశక్తి తో అబ్బురపరిచే విన్యాసాలు చేస్తుంటారు.విజ్ఞాన శాస్త్రంలో అడుగిడుతూ తమ చిన్నారి మెదళ్లకు పదును పెడుతూ అవార్డులు పొందుతుంటారు.అలాంటి కోవలోకే చెందుతాడు సూర్యాపేటకు చెందిన యమా యువరాజ్.ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారి యువరాజ్ చెపుతున్న సమాధానాలను చూసి అక్కడికి వచ్చిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యానికి లోనయ్యారు.కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు కూడా ఎలాంటి బెరుకు,భయానికి లోనవకుండా ప్రశ్న విన్న వెంటనే సమాధానాలు బాల మేధావి బుర్రలో నుంచి బుల్లెట్ల లాగా దూసుకు రావడంతో సంభ్రమాశ్చర్యాలతో పాటు పాటు హర్షద్వానాలు,కరతాల ధ్వనులు మిన్నంటాయి.సూర్యాపేట లోని ప్రముఖ విద్యా సంస్థ ఎమ్మెస్సార్ కిడ్స్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న యమ యువరాజ్ ప్రముఖ వ్యాపారవేత్త,సుమన్ మెడికల్ షాప్ యజమాని యమా ప్రభాకర్ పుష్పలత ల మనుమడు,యమా ప్రమోద్ దీప్తిల చిన్న కుమారుడు.ఎనిమిది సంవత్సరాల వయసులోనే తన తోటి విద్యార్థులను ఉపాధ్యాయులను 'యమహా' అనిపించేలా ఎం ఎస్ ఆర్ సెంట్రల్ పాఠశాలలో నిర్వహించిన ఈవెంట్ లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు.తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు,తనకు విద్య నేర్పిన గురువుల ఆశీస్సులు పొందాడు,తన కన్నవారి ఆశలు ఆశయాలకు సజీవరూపంగా మారి ప్రత్యక్ష విజేతగా నిలిచి గెలిచాడు.అజాతశత్రువుగా,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మానవత్వం గల వ్యక్తిగా సూర్యాపేటలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన తన తాత యమ ప్రభాకర్,నాయనమ్మ పుష్పలత,తాతయ్య, అమ్మమ్మ చకిలీల నాగరాజు,అలివేణి లతో పాటు తన కన్న తల్లిదండ్రులు యమ ప్రమోద్,దీప్తి లు కన్న కలలను నిజం చేస్తూ చిన్న వయసులోనే తన మేధాతనాన్ని నిరూపించుకున్నారు యమా యువరాజ్.విద్యా రంగంలో చిన్నతనంలోనే తన ప్రతిభను ప్రదర్శించి నిజంగా 'యువరాజు' అనిపించుకున్న యమా యువరాజ్ భవిష్యత్తులో మరిన్ని కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని,మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి పెద్దలు,విద్యావంతుల ఆశీస్సులు,అభిమానం సంపాదించుకోవాలని,ఈ సందర్భంగా ప్రతివారు చిన్నారి యువరాజుకు అభినందనలు,ఆశీస్సులు అందించారు.

# జగన్నాధపురం గ్రామ మసీదు నూతన కమిటీ ఎన్నిక



మునగాల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో మసీదు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీకి అధ్యక్షులుగా ఎస్కే సైదా సాహెబ్ ను, ఉపాధ్యక్షులుగా, ఎస్కే మీరాను కోశాధికారిగా ఎస్కే ఖాదర్ ను, ఎక్కువగా ఈ కమిటీలో పదిమంది సభ్యులుగా ఉన్నారని అధ్యక్షులు ఎస్కే సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే సయ్యద్ జానీ, ఎస్కే జాన్ సైదా, ఎస్కే లతీఫ్, మొగల్ సాహెబ్, నాగుల్ మీరా, నాగుల్ భాష, ఎస్.కె కాసిం నబి సాహెబ్, టైలర్ రంజాన్ ,ఆటో రంజాన్ పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఆదివారం రోజున వాకిటి బాల్ రెడ్డి, జంగారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఇఫ్తార్ విందులో మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నోముల శోభ శ్రీనివాస్ రెడ్డి నాయకులు సుమన్ మల్లేష్ కొయ్యడ బాలరాజు కాసుల ప్రసాద్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాండ్ల పేరుతో బిజెపి స్కామ్..!

## రామవత్ తుకారాం నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొండమల్లేపల్లి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి: రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేక పార్టీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలను కుట్రపూరితంగా ఫ్రీజ్ చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామవత్ తుకారాం నాయక్ అన్నారు.పార్టీని ఆర్థికంగా దెబ్బతీయాలని లక్ష్యంతోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా విజయాన్ని ఆపలేరని అన్నారు ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో బిజెపి ప్రభుత్వం పెద్ద స్కామ్ చేసిందని వారు ఆరోపించారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్టోరల్ బాండ్ల పథకం స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద కుంభకోణమని వారు అన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసారు దర్యాప్తు పూర్తయ్యేదాకా అధికార బీజేపీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని స్పష్టం చేసారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీ వేల కోట్ల రూపాయలు నొక్కేసిందని వారు మండిపడ్డారు. ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు తెలిపారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం....



మోతె ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి ): మండలం పరిధిలోని నామవరం గ్రామంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్బంగా అవెంజర్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు హుజూర్నగర్ డిఇ నిమ్మ వెంకట కృష్ణయ్య,స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డిలు లు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడంతోపాటు ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో అవెంజర్స్ యూత్ సభ్యులు గండమల్ల. శ్రీను, నిమ్మ. పవన్, లచ్చిమళ్ళ.విజయ్, చేగోని. శ్రీను, నిమ్మ. వేణు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# అధిక ఎండ తీవ్రత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పెన్ పహాడ్ పి హెచ్ సి డాక్టర్ స్రవంతి



పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): మండలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెన్ పహాడ్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎండ తీవ్రత నుండి రక్షణ కోసం ఎక్కువ గా నీరు త్రాగాలని ,పండ్ల రసాయనాలు త్రాగాలని, వేసవిలో కాటన్ దుస్తులు మాత్రమే వాడాలని, రసాయనాలతో తయారైన కూల్ డ్రింక్స్ ను త్రాగవద్దని ఆమె ప్రజలను కోరారు.ఎండలో ఎక్కువగా ప్రయాణం చేసిన, వ్యవసాయ పనులు చేసిన, ఎండ తీవ్రతకు చెమట రాకుండా ఉన్నప్పుడు పూర్తిగా నీరస%శీ%గా మూర్ఛల నరాలు పని చేయనప్పుడు అత్యవసరంగా వైద్యశాల లో సంప్రదించాలని ఆమె ప్రజలకు సూచించారు. ఉపాధి హామీ కూలీలు వేసవిలో వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ద్రావణం మంచినీరు తరచూ తాగాలని ఉపాధి హామీ ప్రదేశము లో నీడ, తాగునీరు ,ప్రథమ చికిత్స పెట్టెలు అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి హామీ కూలీలు 10 గంటల వరకు పనులు చేసి ఇంటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి గ్రామములో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు.



# ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

రాజాపేట, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఇస్లాం నగర్ కాలనీలో ఇఫ్తార్ విందుకు ప్రజాసేవ సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మసీదు మత గురువు మరియు రంజాన్ మాసపు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారికి ఇఫ్తార్ విందును ఇచ్చి అడ్వాన్సుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ సమితి సభ్యులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కోరెల్లను సత్కరించిన భోగ హరినాథ్

రాజపేట, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) ప్రముఖ సాహితివేత్త, ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయం చైర్మన్ రచయిత భోగ హరినాథ్ ఆదివారం డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కలుసుకొని భోగ హరినాథ్ సత్కారం చేసి సంతోషం వ్యక్తం చేశారు.





# యాదాద్రి పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ధర్మకర్త ను సన్మానించిన .సామల భాస్కర్

రాజపేట, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము నూతన ధర్మకర్తగా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామి నీ నూతన ధర్మకర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం అయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడిపల్లి శ్రవణ్ కుమార్, రఘునాథపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య ,జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి చిన్న గౌరాయపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ గంజి పాండురంగం మరియు పద్మశాలి కుల బాంధవులు తదితరులు ఘనంగా చేనేత శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాచకొండ స్వామి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన వారందరిని అభినందించారు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము ధర్మకర్తగా రాజపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి నూతనంగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని సత్రం తరపున పద్మశాలి కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించేందుకు మరియు సత్రం అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు నమ్మకంతో నియమించిన సభ్యులకు కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ పద్మశాలి సంఘం నాయకులు కుల బాంధవులందరికీ మరియు గ్రామ ప్రముఖులకు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రజల అందరికీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపాలి

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ..**



నడిగూడెం, ఏప్రిల్7 , ప్రజా జ్యోతి: సాగర్ నీటిని ఎడమ కాలువ ద్వారా నిర్బంధంగా పాలేరు రిజర్వాయర్ కు నీటిని తరలించడం సరి అయింది కాదు నీటి పంపిణీలో సమన్యాయం పాటించి ప్రజల దాహార్తిని తీర్చండి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని నిర్బంధంగా పోలీసులను రెవెన్యూ యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్బంధంగా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్కు నీరు తరలించడం సరి అయినది కాదు అని సత్యనారాయణ అన్నారు యుద్ధ ప్రాతిపదికన పాలేరు తో పాటు జిల్లాలోని అన్ని మేజర్ల ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజలకు తాగునీరమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేని విధంగా సాగరాయకట్టు నా నాయకట్టు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని బోరు మోటర్లు నడవని పరిస్థితి ఏర్పడిందని లిఫ్టుల ద్వారా మేజర్ల ద్వారా చెరువులను వెంటనే నింపాలని ఆయన అన్నారు..

# నాణ్యమైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే...

**మండల అధ్యక్షులు దున్న సతీష్...**

నడిగూడెం, ఏప్రిల్ 7 ,ప్రజా జ్యోతి:ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండలంలోని రామాపురం గ్రామంలో నడిగూడెం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు దున్న సతీష్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడం అనేది ప్రతి ఒక్కరి యొక్క హక్కు అని అన్నారు, ఆరోగ్యంగా జీవించడానికి సురక్షితమైన మంచినీరు, స్వచ్ఛమైన గాలి, సముతుల ఆహారం, రక్షణతో కూడుకున్న ఆరోగ్యకరమైన వాతావరణం, వివక్షత లేని స్వేచ్ఛ, ఆరోగ్యకరమైన పని వాతావరణం, అందరికీ ఆరోగ్య విద్య పై అవగాహన అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో తల్లి బిడ్డ కొరకు ఎటువంటి పోషకాహార లోపం లేకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ అభియాన్ కింద అందిస్తున్న ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛ భారత్ ను నిర్మిద్దామని, అంతేకాకుండా ప్రతి ఒక్కరు కూడా ఎక్కువ కాలం జీవించడం-వీలైనంత ఎక్కువ సేవ చేయడం అనే మోటోను తీసుకొని ఆరోగ్యభారతను నిర్మిద్దామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్, బండారు శోభారాణి, బండారు వీరబాబు, నడిగూడెం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మొగలగాని వీరన్న గౌడ్, నడిగూడెం మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పల్లా ఉదయ్ కిరణ్, రామాపురం గ్రామ బిజెపి కోఆర్డినేటర్ చింతలపాటి సైదులు, ప్రసాద్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) : ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల సూరమాంబ సమేత శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు దత్తాయిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్, చైతన్య దంపతులు 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ ను గౌడ



కులస్తుల సమక్షంలో గుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ గుడికి అందజేయడం గొప్ప విషయమని గౌడ కులస్తులతో కలిసి అభినందించారు .ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండం నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు పాల జమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్, గౌడ సంఘం సభ్యులు బాల్ శెట్టి గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, పాల నరసింహులు గౌడ్, పాల చంద్రయ్య గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల సత్తయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడు, తదితరులు పాల్గొన్నారు